2 లో..



## వైద్యానికి ప్రభుత్వం బడ్జెట్ పెంచాలి

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

బుధవారం 24 డిసెంబర్ 2025 పేజీలు : 14

## రైతు సంక్షేమానికి గడ్డిపల్లి కృషి విజ్ఞాన

# కేంద్రం పాత్ర కీలకం

### ఆధునిక వ్యవసాయానికి మహిళా రైతులు ముందుకు రావాలి

### కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్




**గరిడేపల్లి,డిసెంబర్ 23(ప్రజా జ్యోతి):**

రైతు సంక్షేమానికి గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం పాత్ర కీలకమని కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు.మంగళ వారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి శ్రీ అరబిందో గ్రామీణ అభివృద్ధి సంస్థ కృషి విజ్ఞాన కేంద్రం నందు జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా కిసాన్ మేళా,వ్యవసాయ ప్రదర్శనకి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, అటారి డైరెక్టర్ షేక్ మీరా ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ఎస్పి, ఎస్ఆర్ఎస్పి,మూసి,పాలేరు ప్రాజెక్టుల ద్వారా సూర్యాపేట జిల్లాలో సాగు నీరు పుష్కలంగా అందడంతో నాణ్యమైన సన్న బియ్యం పండించటం ద్వారా తెలంగాణ రాష్ట్రములో మంచి డిమాండ్ ఉందని తెలిపారు. ప్రభుత్వనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటికే 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి రైతులు పండించిన సన్న ధాన్యంకు క్వింటాకు బోనస్ 500 రూపాయలు జమ చేయటం జరిగిందని,జిల్లాలో 80,000 ఎకరాలలో పత్తి పంట ...మిగతా 2లో

## బాల వైజ్ఞానిక ప్రదర్శనలో

# ప్రతిభ చూపిన ముత్యాల శ్రీజ

**చౌటుప్పల్, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):**

యాదాద్రి జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన?2025?26 పోటీలు డిసెంబర్ 22, 23 తేదీల్లో వలిగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించబడ్డాయి. జూనియర్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగోజిగూడెం చెందిన 8వ తరగతి విద్యార్థిని ముత్యాల శ్రీజ "సుస్థిర వ్యవసాయం" అంశంపై రూపొందించిన ప్రదర్శనతో ప్రథమ బహుమతి సాధించింది.బహుమతిని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ



సత్యనారాయణ అందజేశారు. ఈ పోటీలకు విద్యార్థిని సిద్ధం చేసిన సైన్స్ ఉపాధ్యాయులు కె.ఆర్. మాధవరెడ్డి, అరుణ. ప్రధానోపాధ్యాయులు కూరెళ్ల శ్రీనివాసులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు.



2 లో..

## శాంతియుతంగా, సౌహార్ద హృదయంతో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలి - సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

## యాదాద్రి లక్ష్మీనరసింహుని హుండీ లెక్కింపు ఆదాయం 2 కోట్ల పదిలక్షల....

**యాదగిరిగుట్ట, డిసెంబర్23 (ప్రజా జ్యోతి):**

శ్రీ లక్ష్మీనరసింహస్వామి హుండీ లెక్కింపు కార్యక్రమానికి ఈరోజు కొండకింద సత్యనారాయణ వ్రత మండపంలో నిర్వహించారు. ఈ లెక్కింపు నిర్వహణలో ఆలయ అధికారులు సిబ్బంది పోలీసు అధికారుల పర్యవేక్షణలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారి ఉండి 29 రోజుల ఆదాయం 2,10,04,942(రెండు కోట్ల పదిలక్షల నలభై తొమ్మిది వందల నలభై రెండు రూపాయలు భక్తులచే వచ్చిన స్వామి వారి ఆదాయం, అంతేకాకుండా వివిధ దేశాల కరెన్సీ కూడా ఉండిలో భక్తులు మొక్కులుగా చెల్లించారు.75 గ్రాముల బంగారం, ఐదు కిలోల 600 గ్రాములు వెండి స్వామి వారి ఉండిలో భక్తులు వేసి మొక్కులు తీర్చుకున్నారని ఆలయ ఈవో వెంకటరావు తెలిపారు. ఈ హుండి లెక్కింపు కార్యక్రమంలో సీసీ కెమెరాలు పోలీస్ సిబ్బంది పర్యవేక్షణలో ఉండి లెక్కింపు సాగిందని ఈవో తెలిపారు.





2 లో..

## చౌటుప్పల్‌లో కేటీఆర్‌కు ఘన స్వాగతం

చౌటుప్పల్ మీదుగా నల్గొండకు వెళ్తున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్‌కు బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.

# వైద్యానికి ప్రభుత్వం బడ్జెట్ పెంచాలి

### తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత

### ఆలేరులో 100 పడకల ఆసుపత్రి చేయాలి

ఆలేరు డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి)
ప్రభుత్వం వైద్యానికి బడ్జెట్ పెంచుతూ దావఖానలో సరిపడు వైద్య సిబ్బంది ఏర్పాటు చేయాలని తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని ప్రభుత్వ దావకాన సందర్శించి ఈ







సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆలేరులో గత 40 సంవత్సరాల నుండి ఒకటే సిహెచ్సి ఉండడం బాధాకరమన్నారు. ఆలేరును వంద పడకల ఆసుపత్రి చేసినట్లయితే చుట్టుపక్కల ఉన్న ప్రజానీకానికి ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి మరమతులకు డబ్బులు వచ్చాయని చెప్పున్నప్పటికీ ఇప్పటివరకు రాలేదు అన్న సంగతి గుర్తు చేశామన్నారు. స్టాఫ్ కు జీతాలు పెండింగు ఉందని చెప్పడంతో ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు. ఆస్పత్రిలో సరిపడా స్టాఫ్ ను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ డాక్టర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. కాంపౌండ్ వాల్ లో కూడా బెడ్లు ఏర్పాటు చేయడం మంచిదన్నారు. వైద్యం అందరికీ అందుబాటులో అందుతుందని సూపరెంట్ స్వప్న రాథోడ్ కు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఆలేరులో బ్రిడ్జి నిర్మాణం వెడల్పుగా చేసినట్లయితే వాన దారులకు ఇబ్బందులు కలవకుండా ఉంటుందన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని ఆలేరు దుర్గమ్మ గుడి దగ్గర బ్రిడ్జి ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్‌లో కేటీఆర్‌కు ఘన స్వాగతం

చౌటుప్పల్, డిసెంబర్ 23 ( ప్రజా జ్యోతి ):
చౌటుప్పల్ మీదుగా నల్గొండకు వెళ్తున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. దండు మల్కాపూర్ సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు కేటీఆర్‌కు ఆత్మీయంగా స్వాగతం తెలిపారు. కేటీఆర్ వెంట మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, రాష్ట్ర నాయకులు పల్లె రవి ఇతరులు కూడా ఉన్నారు.- బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేతలుచౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కొండ గణేష్ తోపాటు పలువురు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కేటీఆర్ వారిని పార్టీ కండువలు కప్పి బిఆర్ఎస్ లోకి ఆహ్వానించారు

# రైతు సంక్షేమానికి గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం పాత్ర కీలకం

### ఆధునిక వ్యవసాయానికి మహిళా రైతులు ముందుకు రావాలి

### కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

(మొదటి పేజీ తరువాయి)




పండిస్తున్నా రని,పత్తి పంటలో అధిక సాంద్రత విత్తన పద్ధతి ద్వారా అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు.సంప్రదాయ పంటల నుండి అధిక లాభాలు వచ్చే ప్రత్యామ్నాయ పంటలు పామ్ ఆయిల్ సాగు,కూరగాయలు,పండ్ల తోటలు,మల్టి క్రాపింగ్ వైపు మారితే తక్కువ సమయంలోనే లాభాలు పొందవచ్చని సూచించారు.వానలు రాకముందే సాయిల్ టెస్ట్ చేపించి ఏ పంట సాగు అనుకూలమో వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు తీసుకొని సాగు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు.కూలీల కొరత నివారించేందుకు డ్రమ్ సీడ్, వెదజల్లే పద్ధతి ద్వారా వరి సాగు చేయటంతో ఖర్చులు తగ్గుతాయని 10 ఎకరాలను ఒక్క వ్యక్తి సాగు చేసి అధిక లాభాలు పొందితేనే చేసిన కష్టానికి ఆదాయం సరిపోతుందని తెలిపారు.డిమాండ్ ఉన్న పంటలను సాగు చేసి ఆదాయం పొందేలా కెవికె ద్వారా రైతులకు ఎక్కువ అవగాహన కల్పించాలని రైతులు అందరు కలిసి ఎఫ్ పిఓ ఏర్పాటు చేస్తే ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని అన్నారు.రైతులు ఆధునిక పద్ధతులను ఉపయోగించుకుంటూ పంట సాగు చేస్తే అధిక దిగుబడి సాధించి రైతులు ఆనందంగా ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం అటారి డైరెక్టర్ షేక్ మీరా మాట్లాడుతూ వరి పంటను తక్కువ ఖర్చుతో అధిక లాభదాయకంగా వచ్చేలా కెవికె శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించాలని అలాగే బయో ఫోర్టీ ఫైడ్ రైస్ పండిస్తే ఆహార భద్రత తో పాటు,పోషణ భద్రత కూడా లభిస్తుందని అన్నారు.నేరుగా విత్తడం ద్వారా రైతులకు ఖర్చులు తగ్గుతాయని,నేలసారాన్ని కాపాడేందుకు సేంద్రియ ఎరువులను ఉపయోగించాలని ఉద్యానవన పంటలు,వ్యవసాయం యాంత్రికరణ చేయడం,పంటను ప్రాసెసింగ్ చేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చు అని తెలిపారు.మహిళా రైతులు ఆధునిక పద్ధతులతో వ్యవసాయం చేసేందుకు ముందుకు రావాలని,అధిక సాంద్రత పత్తి సాగు చేయడంతో ఎకరాన్ని 12 క్వింటాళ్ల దిగుబడి సాధించవచ్చు అని సన్న, చిన్న కారు రైతులు దేశీయ కోళ్లను పెంపకం ద్వారా ఖర్చు లేకుండా ఆదాయం పొందచ్చని అన్నారు. నూతన ఆలోచనలతో ముందుకు సాగితే వ్యవసాయం లాభ సాటిగా ఉంటుందని ఈ సందర్భంగా సూచించారు.నూతన పద్ధతులతో వ్యవసాయం చేస్తున్న అనంతారం గ్రామానికి చెందిన బైరెడ్డి రామిరెడ్డి, నర్సింహులగూడెం గ్రామానికి చెందిన నాగరాజును,సంగెమ్ కు చెందిన షరీఫ్ ను,నారాయణ గూడెం చెందిన వెంకటరెడ్డిని మాధవరం గ్రామానికి చెందిన రజనీ,టెర్రస్ గార్డెన్ ఫార్మర్ మమతాను కలెక్టర్,అటారీ డైరెక్టర్ ఘనంగా సన్మానం చేసి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమం లో డిపిఓ శ్రీధర్ రెడ్డి, హార్టికల్చర్ అధికారి నాగయ్య, అటారీ ప్రిన్సిపల్ శాస్త్రవేత్త ఏ ఆర్ రెడ్డి,కే వి కే గడ్డిపల్లి సీనియర్ శాస్త్రవేత్త నరేష్,అధికారులు, సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుతంగా, సౌహార్ద హృదయంతో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలి - సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

### క్రిస్మస్ వేడుకల నిర్వహణపై నియోజకవర్గ స్థాయి సమన్వయ సమావేశం

మిర్యాలగూడ, డిసెంబర్ 23,( ప్రజాజ్యోతి )
: క్రిస్మస్ పర్వదినాన్ని శాంతియుత వాతావరణంలో, సౌహార్ద హృదయంతో వేడుకగా జరుపుకోవాలని జిల్లా స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడసబ్-కలెక్టర్ నారాయణ అమిత్ కోరారు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో డీఎస్పీ కె. రాజశేఖర్ రాజు తో కలిసి మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన చర్చ్ ఫాదర్లు, పాస్టర్లు మరియు చర్చ్ కమిటీ సభ్యులతో క్రిస్మస్ విందు మరియు క్రిస్మస్ వేడుకల నిర్వహణపై నియోజకవర్గ స్థాయి సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ పండుగలు వేడుకలు ఏవైనా ప్రజా శాంతిభద్రతలను కాపాడాల్సిన అవసరం అందరి పైన ఉందన్నారు. ఇతరులకు ఇబ్బందికర పరిస్థితులు కల్పించకుండా శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలని కోరారు. డి.ఎస్.పి మాట్లాడుతూ భద్రతకు సంబంధించిన అంశాలపై వివరించి, పండుగ కాలంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖతో పూర్తి సహకారం అందించాలని పాల్గొన్నవారిని కోరారు.కొన్ని సూచనలు తెలిపారు.అన్ని క్రిస్మస్ వేడుకలు, ప్రార్థనలు, విందులు మరియు ఊరేగింపులు సాధారణ ప్రజలకు అసౌకర్యం కలగకుండా శాంతియుతంగా నిర్వహించాలన్నారు. నిర్వాహకులు సంబంధిత అధికారుల ద్వారా మంజూరు చేయబడిన అనుమతులను కచ్చితంగా పాటించాలన్నారు.కార్యక్రమ స్థలాల్లో జన సమూహ నియంత్రణ, పార్కింగ్, పారిశుధ్యం మరియు అగ్నిమాపక భద్రతకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.వేడుకల సందర్భంగా ఏవైనా సమస్యలు లేదా అవసరాలు తలెత్తినట్లయితే వెంటనే స్థానిక పరిపాలన అధికారులకు లేదా పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. క్రిస్మస్ వేడుకలను క్రమశిక్షణతో మరియు శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు పూర్తి సహకారం అందిస్తామని చర్చి ప్రతినిధులు హామీ ఇవ్వడం జరిగింది. ఈ సమావేశం నందు డి ఎ ఓ శ్రీనివాస శర్మ, ఐదు మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, అన్ని సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# మహాత్మా గాంధీ యూనివర్సిటీ సెటిల్ బ్యాడ్మింటన్ జట్టుకు ఎంపికైనకె ఆర్ ఆర్ కళాశాల విద్యార్థి డి. శ్రావణ్ కుమార్

**కోదాడ టౌన్,డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని కేఆర్ఆర్ ప్రభుత్వ అటాన మస్ డిగ్రీ కళాశాల బీకాం తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి డి శ్రావణ్ కుమార్ సోమవారం మహాత్మా గాంధీ యూనివ ర్సిటీలో నిర్వహించిన అనుబంధ డిగ్రీ కళాశాలల క్రీడా పోటీలో భాగంగా షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రత్యేక ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ జట్టుకు ఎంపికయ్యాడు. ఆయన యూనివర్సిటీ జట్టు తరపున 2026 సంవత్సరం జనవరి 3 నుంచి 6 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు లోని కేఎల్ యూనివర్సిటీలో నిర్వహించే ఇంటర్ యూనివర్సిటీల మెన్ టోర్నమెంట్లో పాల్గొంటారు. మంగళవారం కళాశాలలో షటిల్ బ్యాడ్మింటన్షటిల్ బ్యాడ్మింటన్ యూనివర్సిటీ జట్టుకు ఎంపికైన డి శ్రావణ్ కుమార్ ను కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ చందా అప్పారావు, పిడి పి ఫ్రాన్సిస్, అధ్యాపకులు శాలువాతో సత్కరించి అభినందించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి. సైదిరెడ్డి, నాగిరెడ్డి,



ఎస్ఎం రఫీ, వెంకటేశ్వర్ రెడ్డి, కేలోతు సైదులు ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# సర్పంచ్ గుండు రామంజీ గౌడ్ కి సన్మానం



**గరిడేపల్లి,డిసెంబర్ 23(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయిని గూడెం గ్రామ సర్పంచ్ గుండు రామంజీ గౌడ్ ని పలువురు నాయకులు,కార్యకర్తలు గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచిగా ఏకగ్రీవానికి సహకరించిన గ్రామ ప్రజానీకానికి అన్ని పార్టీల నాయకులందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాపై మీరు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతానని అన్నారు.

# నట్టల నివారణతో జీవాల్లో ఎదుగుదల,, పశువైద్యాధికారి బి.రవి



నట్టల నివారణతో జీవాల్లో ఎదుగుదల ఉంటుందని పశువైద్యాధికారి బి.రవి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య ఉచిత నట్టల నివారణ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు ఈ సందర్భంగా పశువైద్యాధికారి మాట్లాడుతూ జీవాల్లో నట్టల బెడద సర్వసాధారణమని,నేలకు దగ్గరగా మేత మేయడం వల్ల ఆ సమస్య ఉత్పన్నమవుతున్నదన్నా రు. మేత లభ్యం కానప్పుడు, పోషకాల లోపం ఏర్పడినప్పుడు, వానకాలం,అనావృష్టి సందర్భాలు, అంటు వ్యాధులు ప్రబలిన సమయాల్లో ఈ పరాన్న జీవుల బెడద అధికంగా ఉంటుందన్నారు. 340 గొర్రెలకు,236 మేకలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్,గొర్రె,మేకల పెంపకం పాల్గొన్నారు.

## చిలుకూరు ఎస్సై సస్పెన్షన్ వరకూ ఉద్యమం ఎమ్మార్పీఎస్

కోదాడ టౌన్, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేసి, ఎస్సీ?ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు హత్య కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో మంగళవారం కోదాడ పట్టణం రంగా థియేటర్ చౌరస్తాలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు, మండల అధ్యక్షుడు పిడమర్తి చిన్న వెంకట్రావు పాల్గొన్నారు. వక్తలు గాంధీనగర్‌కు చెందిన కర్ల రాజేష్ మృతికి చిలుకూరు ఎస్సైనే ప్రధాన కారణమని ఆరోపించారు. ఈ నెల 30న రాజేష్ సంతాప సభను కోదాడలో నిర్వహిస్తామని తెలిపారు. ఇదే ఫార్మాట్ మీకు సరిపోతే చెప్పండి.




# గుడిబండలో పోలీసుల ఐక్యత.. మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి చేయూత



✓ మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి పోలీసుల అండ

**కోదాడ టౌన్,డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గుడిబండ గ్రామానికి చెందిన కానిస్టేబుల్ శీలం కమలాకర్ కుటుంబానికి పోలీసు శాఖ మానవత్వంతో అండగా నిలిచింది. కమలాకర్ కుటుంబ సభ్యులైన తల్లి, సోదరికి గుడిబండ గ్రామంలోని పోలీసు శాఖకు చెందిన వివిధ హోదాల్లో పనిచేస్తున్న అధికారులు తమ వంతు సహాయంగా రూ. 65,000 నగదును మంగళవారం అందజేశారు. ఈ నగదు సహాయాన్ని గ్రామ మొట్టమొదటి యస్ఐ (రిటైర్డ్) పులి వెంకటేశ్వర్లు, ప్రసన్నకుమారి, ఎస్కే మదర్ సాబ్, కాలతిరిపి తిరుపయ్య, ఊదర వెంకటరత్నం ల చేతుల మీదుగా కమలాకర్ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ యస్ఐ పులి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గ్రామంలో పోలీసు శాఖకు చెందిన ఉద్యోగుల కుటుంబాలకు ఎలాంటి ఆపదలు, అవసరాలు ఎదురైనా పోలీసు అధికారులు అందరూ ఐక్యంగా నిలబడి సేవ చేయాల్సిన బాధ్యత ఉందని అన్నారు. కమలాకర్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, పోలీసు శాఖ పరంగా రావాల్సిన అన్ని బెనిఫిట్లు త్వరితగతిన అందేలా జిల్లా ఎస్పీని కలిసి కుటుంబ పరిస్థితిని తన వంతుగా వివరించి సహకారం అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా కమలాకర్ కుటుంబ సభ్యులు నగదు సహాయం అందించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. కష్ట సమయంలో పోలీసు శాఖ తమకు అండగా నిలవడం మరువలేనిదని వారు భావోద్వేగంగా పేర్కొన్నారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీలో క్రిస్మస్, కల్చరల్ డే వేడుకలు

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి)మండలంలోని దేశముఖీ సమీపంలో ఉన్న విజ్ఞాన్స్ యూనివర్సిటీలో మంగళవారం క్రిస్మస్ మరియు కల్చరల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాటలు, నాటికలు, నృత్యాలతో ప్రదర్శనలు



నిర్వహించి ఉత్సాహాన్ని చూపించారు. శాంతా క్లాజ్ మిఠాయిలు పంచడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు, అడ్వైజర్ డాక్టర్ పూనం మాలకొండయ్య కేక్ కట్ చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలలో సిబ్బంది, డీన్లు, విద్యార్థులు భాగస్వామ్యమయ్యారు.

## బండి పృథ్వి రాణి శ్రీనివాస్ కు ఘన సన్మానం

ఆలేరు డిసెంబర్ 23 (ప్రజ జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సాయిగూడెం వార్డ్ మెంబర్‌గా పోటీ చేసి విజయం సాధించిన బండి పృథ్వి రాణి శ్రీనివాస్ ను సాయిగూడెం బిఆర్ఎస్ గ్రామశాఖ తరపున శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల సెంటర్ చైర్మన్ ఉదరి రాములు, మొగుళ్ల దేశాయిరెడ్డి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండ చంద్రారెడ్డి, ముద్దేపాక లక్ష్మయ్య, పుట్ట పవన్, గోపు మహేందర్ రెడ్డి, ముద్దేపాక నరసయ్య, అంజద్, గంగాధరి సత్తయ్య, సంఘీ స్వామి, కళ్లెం రవి, ఆలేటి నరసయ్య, గంగాధరి రాజు, బొప్పాపురం వెంకటేష్, బొడ్డు మహేందర్, ముద్దేపాక రత్నాకర్, మక్బుల్, గోవిందు బిక్షపతి, బోగారం మురళి, ముద్దేపాక రాణి, ముద్దెపాక రమ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



# క్లిష్టతరమైన వైద్యం తో బ్రెయిన్ స్ట్రోక్ రోగి ప్రాణాలు నిలిపిన మలక్ పేట యశోదా వైద్యులు






**మిర్యాలగూడ, డిసెంబర్ 23,( ప్రజాజ్యోతి ):**

తీవ్రమైన బ్రెయిన్ స్ట్రోక్ తో అపస్మారక స్థితిలో ఉన్న మహిళా రోగి ప్రాణాలను అత్యంత క్లిష్టతరమైన వైద్యంతో కాపాడారు మలక్ పేట యశోద వైద్యులు ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ సురిశెట్టి భరత్ కుమార్, ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ కామేపల్లి హరి కిషోర్ బృందం. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సంఘటన తీరును వివరించారు. జిల్లాలోని తిప్పర్తి మండలం మామిడాలకు చెందిన చల్లా సునీత ఇటీవల తీవ్రమైన బ్రెయిన్ స్ట్రోక్ తో తలనొప్పి, కుడి చేయి స్పర్శ కోల్పోవడం లాంటి సమస్యలతో యశోద ఆసుపత్రికి చేరగా, పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకున్న వైద్యులు పలు రకాల పరీక్షలు చేసి ఎం సి ఏ మూడు సెగ్మెంట్లు బ్లాక్ కావటం గుర్తించారు. వెంటనే మెకానికల్ థ్రాంబెక్టమి, 24గంటలు టిరో ఫిబాన్ ఇన్ఫ్యూషన్,హైడోస్ స్థాటిన్ లాంటి క్రిటికల్ కేర్ చికిత్స ద్వారా వైద్యం సకాలంలో అందజేయడంతో రోగి ప్రాణాలు కాపాడటమే కాక, వారం రోజుల్లోనే తిరిగి పూర్వస్థితికి తీసుకురావటం జరిగిందని తెలిపారు. అత్యంత క్లిష్టతరమైన పరిస్థితుల్లో కూడా ప్రాణాలను నిలబెట్టే యశోద ఆసుపత్రుల అత్యుత్తమైన వైద్య సేవలకు ఈ సంఘటన ఉదాహరణగా నిలుస్తుంది అన్నారు. తమ ఆసుపత్రిలో ఉన్న అధునాతన సౌకర్యాలు, సమర్థమంతమైన వైద్య బృందం తో ఎలాంటి క్లిష్టతరమైన వ్యాధులైన సమర్ధవంతంగా ఎదుర్కొని రోగిప్రాణాలను నిలబెడతామని హాస్పిటల్స్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కే శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర లు తెలిపారు. అకస్మాత్తుగా వచ్చిన బ్రెయిన్ స్ట్రోక్ తో చావు అంచుల వరకు వెళ్లిన తనను అధునాతన వైద్య సౌకర్యంతో తిరిగి మామూలు స్థితికి తీసుకువచ్చిన యశోద వైద్య బృందానికి చల్లా సునీత దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ. వాసు కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గరిడేపల్లి ఎస్ఐ ని సన్మానించిన రంగాపురం ప్రజలు



**గరిడేపల్లి,డిసెంబర్ 23(ప్రజా జ్యోతి):**

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని రంగాపురం గ్రామపంచాయతీ పరిధిలో ఎలాంటి గొడవల, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గరిడేపల్లి ఎస్సై సలిగంటి నరేష్ పలు జాగ్రత్తలు తీసుకుని ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో రంగాపురం గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన కట్ట కళ్యాణి అశోక్ ఆధ్వర్యంలో ఎస్ఐ చలికంటి నరేష్ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కట్ట కళ్యాణి అశోక్ ఎస్ఐ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోటు పూర్ణచందర్రావు,గ్రామ కార్యదర్శి తిరగమల్ల కిరణ్,సిపిఐ ఎంఎల్ కార్యదర్శి నాగులు,ఒక్క వంతుల కిషోర్, కేసగాని లక్ష్మయ్య,గండు సైదులు,బూర సతీష్,పోలీస్ పాల్గొన్నారు.

# మహిళల భద్రత హక్కుల పరిరక్షణ




**ఆలేరు డిసెంబర్ 23 (ప్రజ జ్యోతి)**

మహిళల భద్రత, హక్కుల పరిరక్షణ దిశగా అలేరు పట్టణంలో సఖి సెంటర్ (వన్ స్టాప్ సెంటర్) హెల్ప్‌లైన్?181 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 108 అంబులెన్స్ సేవల సిబ్బంది చురుకుగా పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, మహిళలు ఎలాంటి హింస లేదా వేధింపులకు గురైన సందర్భాల్లో భయపడకుండా హెల్ప్‌లైన్ 181 ను సంప్రదించాలని సూచించారు. సఖి సెంటర్ ద్వారా తక్షణ వైద్య సహాయం, న్యాయ సలహా, కౌన్సెలింగ్, పోలీస్ సహాయం అందించబడుతాయని తెలిపారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవలు వెంటనే స్పందించి బాధితులకు సహాయం అందిస్తాయని వివరించారు.కార్యక్రమంలో స్థానిక మహిళలు, ప్రజలు పాల్గొని సఖి సెంటర్ మరియు 108 సేవలపై అవగాహన పొందారు.

# సహకార సంఘాలను రాజకీయాలకు బలి చేయొద్దు

**ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాలను ఎన్నుకోవాలి సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్**



సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 23, (ప్రజాజ్యోతి) : రైతు సహకార సంఘాలకు ఎన్నికల నిర్వహించి పాలకవర్గాలను ఎన్నుకొని మరింత పటిష్టం చేయాలని బి ఆర్ ఎస్ నాయకుడు, సర్పంచుల సంఘం రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు యాదయ్య గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాలకు రాజకీయ నాయకులను నామినేటెడ్ పోస్టులతో పదవులను కట్టబెట్టాలని చూడడం సరైనది కాదన్నారు. రైతు సహకార సంఘాలను బలోపేతం చేయాల్సింది పోయి రాజకీయ నాయకులతో నామినేటెడ్ చేస్తే సంఘాలు కలుషితమైపోతాయన్నారు. సంవత్సరం కాలంగా సింగిల్ విండోలకు ఎన్నికలు నిర్వహించకుండా సంఘాలకు ఎన్నికలు పెడితే ఓడిపోతామనే భయంతో నామినేట్ చేయాలని నిర్ణయించడం పట్ల విమర్శించారు. అన్ని వ్యవస్థలను రాజకీయ పార్టీల కనుసందులలో ఉంచుకోవాలని చూడడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ధ్వజమెత్తారు. సహకార సంఘాలకు ఎన్నికల ద్వారానే కమిటీలు వేయాలని అప్పుడే సంఘాలు మరింత పటిష్టంగా పనిచేస్తాయని యాదయ్య గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

ఆలేరు డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి )
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుండ్లగూడెం గ్రామానికి చెందిన రైతులు బోప్పిడి పాపిరెడ్డి, సిలువేరు బాలరాజులను ఘనంగా సత్కరించారు. పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన వ్యక్తిత్వ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శన నాటికలు, పాటలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పోరేటి రంగయ్య, ఉపాధ్యాయులు స్వర్ణలత, ప్రసూన ,శంకరయ్య ,రాధిక, శ్రీధర్ ,మల్లేశం, కవిత ,జోత్స విద్యార్థులు పాల్గొన్నారు.



## రోజ్ బడ్స్ పాఠశాలలో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి): చౌటుప్పల్‌లోని రోజ్ బడ్స్ పాఠశాలలో రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రైతు వేషధారణలో సందడి చేస్తూ ఆటపాటలతో ప్రేక్షకులను అలరించారు. రైతుల ప్రాధాన్యతను చాటిచెప్పే నృత్యాలు, పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.అనంతరం పాఠశాల కరస్పాండెంట్ జానీ బేగం మాట్లాడుతూ... దేశ ఆర్థిక వ్యవస్థకు రైతులే వెన్నెముక అని పేర్కొన్నారు.



విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే వ్యవసాయంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల కష్టాన్ని గుర్తించి వారి సేవలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నైబాయి గ్రామంలో శ్రీశ్రీశ్రీ హనుమాన్ గాయత్రి మూడవ హోమం

నార్కట్ పల్లి, డిసెంబర్ 23 ( ప్రజా జ్యోతి ): నార్కట్పల్లి మండలం పరిధిలోని ఎం.ఎడవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని నై బాయి గ్రామంలో మంగళవారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ హనుమాన్ గాయత్రి యజ్ఞాన్ని, పండితులు



జానకిరామ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నకిరేకల్ శాసనసభ్యులు వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత, గ్రామ సర్పంచ్ కందగట్ల రజిని - యాదవ రెడ్డి, ఉప సర్పంచ్ పైల్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ సామ నరేందర్ రెడ్డి, పాశం గోపాల్ రెడ్డి, సోమ యుగేందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, నర్సిరెడ్డి, సత్తిరెడ్డి, భగవంతు రెడ్డి, శేఖర్ రెడ్డి, లింగారెడ్డి, కొండల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ

### గ్రామంలో తిరుగుతూ సమస్యల పరిశీలన నూతన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 23, (ప్రజాజ్యోతి)**

: సంస్థాన్ నారాయణపురం గ్రామ నూతన సర్పంచ్ ఉప్పల





విజయలక్ష్మి లింగస్వామి ప్రమాణ స్వీకారం చేసిన మరుసటిరోజే గ్రామ సమస్యలపై ఆరా తీయడం ప్రారంభించారు. మంగళవారం పంచాయతీ కార్యదర్శి, సిబ్బందితో కాలనీలలో తిరుగుతూ గ్రామ సమస్యలను తెలుసుకుంటున్నారు. ఎస్సీ బాలుర హాస్టల్ దగ్గర ఉన్న మురికి కాలువ కందకాన్ని పరిశీలించారు. మురుగునీరుతో విద్యార్థులకు చుట్టుపక్కల ఇండ్ల ప్రజలు దుర్వాసన ఈగలు దోమలతో ఇబ్బందులు పడుతున్నట్లుగా ప్రజలు వివరించారు. అనంతరం మండల కేంద్రంలోని పశువుల ఆసుపత్రిలో గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొండేటి నరసింహ, వార్డు సభ్యులు బంధువుల బాలకృష్ణ, సూరపల్లి వెంకటేశం, నాయకులు అందే యాదయ్య, పల్లె గోపాల్ రెడ్డి, రహీం షరీఫ్ , గునిగంటి రాజు, శంకరయ్య పాల్గొన్నారు.

# బాలల పరిరక్షణ బాధ్యతగా చేపట్టాలి బాల కార్మిక వ్యవస్థను రూపుమాపాలి - కమిషనర్ జి.శ్రీనివాస్

**మిర్యాలగూడ, డిసెంబర్ 23,( ప్రజాజ్యోతి ):**

బాల కార్మిక వ్యవస్థను రూపుమాపి, బాలల సంరక్షణ బాధ్యతగా చేపట్టాలని కోరారు మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్.పట్టణ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశము మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చైర్మన్ గా వ్యవహరించిన కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో బాల్య వివాహాలు చాలా జరుగుతున్నాయని అదేవిధంగా బాల కార్మికుల సంఖ్య కూడా చాలా ఎక్కువ మొత్తంలో ఉన్నదని వాటిని తగ్గించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదన్నారు.అదేవిధంగా ప్రతి నెల మొదటి శుక్రవారం ఈ కమిటీలో ఉన్నవారు ప్రతి అంశం గురించిచర్చించుకోవాలని సూచించారు. పిల్లల విషయంలో చట్టబద్ధంగా ప్రతి వాడలో పరిరక్షణ కమిటీలు బాధ్యతలు తీసుకోవాలని అన్నారు. పిల్లలను చట్ట పరంగా ఎవరైనా దత్తత తీసుకోవాలంటే ఐసిడిఎస్ వాళ్లకు అప్లికేషన్ పెట్టుకోవాలని



కోరారు. బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జ్ఞానేశ్వరి,డీసీపీయూ వి. రమణి, మెప్మా టిఎంసి ఈ.బక్కయ్య,ఐసిడిఎస్ సూపర్వైజర్లు సిహెచ్ పద్మ, లీలాకుమారి, నజీమాబేగం,నాగమణి, పద్మా,సివోలు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సతీష్,వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ పేరు తొలగించడం దేశ చరిత్రను అవమానించడమే

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్-

### సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు

హుజూర్ నగర్, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి): కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకం పేరులోని జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడం దేశ చరిత్రను అవమానించడమేనని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ లో సిపిఐ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ పేరును తొలగించడానికి ఖండిస్తూ నిరసన వ్యక్తం చేసి గాంధీ పార్క్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్య విధానాలపై దాడి చేయడం పరిపాటిగా మారిందన్నారు. గ్రామీణ పేదల హక్కులకి విఘాతం కలిగించేలా ఉపాధి హామీ పథకం మార్పులు



చేయడం తగదన్నారు. దేశ ప్రజల పక్షాన పోరాడిన మహాత్ముడి పేరు తొలగించడం రాజకీయ కక్షతో తీసుకున్న నిర్ణయం తప్ప దానివల్ల ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకంలో తీసుకువచ్చిన మార్పులను వెంటనే వెనక్కి తీసుకోవాలని లేకపోతే ప్రజా ఉద్యమాలతో తగిన గుణపాఠం నేర్పుతామని హెచ్చరించారు. పేర్లు మార్పు చేసినంత మాత్రాన చరిత్రను సత్యాన్ని ప్రజల నుండి వేరు చేయలేరన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు దేవరం మల్లేశ్వరి, దొంతగాని సత్యనారాయణ, జడ శ్రీనివాస్, మామిడి వెంకయ్య, సోమగాని కృష్ణ, కందుల వెంకటేశ్వర్లు, కొప్పోజు సూర్యనారాయణ, గుండా రమేష్, యల్లావుల ఉమా, సుందరి పద్మ, పొనుగుపాటి వాసుదేవరావు, శ్యామ్ సన్, బత్తిని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ విడుదల చేయాలని ఎమ్మెల్సీకి వినతి

### ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆలేరు మండల కమిటీ

ఆలేరు డిసెంబర్ 23 ప్రజా జ్యోతి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ విడుదల చేయాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకి ఎస్ఎఫ్ఐ ,డివైఎఫ్ఐ ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందించారు. అనంతరం మండల కార్యదర్శి



కాసుల నరేష్ మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ఎమ్మెల్సీ కవితను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# బొండుగుల ఉప సర్పంచ్ ఎన్నిక పట్ల అధికారులను తప్పు పట్టొద్దు.....

### రాజకీయం చేయకుండా అభివృద్ధికై కలసి రావాలి.....

రాజాపేట, డిసెంబర్ 23 : (ప్రజా జ్యోతి) ఉప సర్పంచి ఎన్నిక పూర్తి నిబంధనల ప్రకారమే కొనసాగిందని, సంబంధిత అధికారులను అకారణంగా తప్పు పట్టొద్దని బొండుగుల గ్రామ సర్పంచి పయ్యావుల ఎల్లయ్య గ్రామ పెద్దలు అన్నారు. మంగళవారం వారు బంధుగులలో ప్రత్యేకంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈనెల 11వ తేదీన ఉప సర్పంచ్ ఎన్నిక కార్యక్రమం పూర్తి ఎన్నికల నియమావళి ప్రకారమే జరిగిందన్నారు. ఎన్నికల అధికారి ని తప్పుపడుతూ నిరాధార ఆరోపణలు చేయడం సబబు కాదని ఉప సర్పంచ్ ఎన్నిక సమయంలో అబీద్ ను ఎన్నుకున్న వార్డు సభ్యులే మరుసటి రోజు నుండి మాట మారుస్తూ వ్యవహరించడం న్యాయం కాదని కోరారు. కొందరు రాజకీయ స్వార్థ ప్రయోజనం కోసం కొందరు వార్డు సభ్యులను తప్పుదోవ పట్టిస్తూ లేనిపోని గందరగోళం సృష్టిస్తున్నారని చెప్పారు. అన్ని పార్టీల నాయకులు పెద్దలు, పాలకవర్గ సభ్యులు అందరూ గ్రామ అభివృద్ధి కోసం పాటుపడి సహకరించాలని కోరారు. బొండుగుల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ కృషి చేయాలని అధికారుల దృష్టిలో సమస్యాత్మక గ్రామంగా ముద్రపడేలా వ్యవహరించొద్దని కోరారు. 22 నెలల ప్రత్యేక అధికారుల పాలనలో అనేక గ్రామ ప్రజల సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని వాటన్నింటినీ సమిష్టిగా కలసి పరిష్కరించుకోవాలని అవసరమైతే సంబంధిత అధికారులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధుల మంత్రుల సహకారం కూడా తీసుకోవాలని అందుకు పెద్దలు, అన్ని పార్టీల నాయకులు, గ్రామస్తులంతా ఐక్యంగా ఉండాలని తెలిపారు. చారిత్రాత్మకంగా రాజకీయంగా ప్రత్యేక గుర్తింపు ఉన్న బొండుగుల గ్రామంలో సమస్యలన్నీ ఒక్కటొక్కటిగా పరిష్కరించేందుకు ఐదు సంవత్సరాల కాలం సహకరించాలని కోరారు.బొండుగుల గ్రామ సర్పంచ్ పయ్యావుల ఎల్లయ్య, ఉప సర్పంచ్ ఆబిద్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గోపగోని యాదగిరి గౌడ్, గ్రామస్తులు సిద్ధులు, ఇప్ప వెంకన్న, రాజ్యం ఐలెన్ , కొమురయ్య, అజయ్ కొండూరి స్వామి, శీను తదితరులు ఉన్నారు.



# స్టేట్ లెవెల్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో జూలూరు విద్యార్థినుల ప్రతిభ

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):**



హైదరాబాద్ మియాపూర్‌లో నిర్వహించిన స్టేట్ లెవెల్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో మండలంలోని జూలూరు గ్రామానికి చెందిన విద్యార్థినులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో పలు పతకాలు సాధించి మండలానికి గర్వకారణంగా నిలిచారు. పతకాలు సాధించిన విద్యార్థినులను పోచంపల్లి మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) ప్రభాకర్ అభినందించారు. క్రీడల్లో రాణిస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పోటీల్లోఎన్. పావని గోల్డ్ మెడల్, కె. ప్రభావిత గోల్డ్ మెడల్, తన్మయి గోల్డ్ మెడల్, హారిక సిల్వర్ మెడల్,పి. శ్రావణి వర్షిత సిల్వర్ మెడల్, వర్షిక బ్రాంజ్ మెడల్, రిషిత బ్రాంజ్ మెడల్, జెస్సికా బ్రాంజ్ మెడల్, భువన బ్రాంజ్ మెడల్ సాధించినట్లు కరాటే శిక్షకులు మాస్టర్ గంగాదేవి జంగయ్య, వినోద్ కుమార్, బాల్‌రాజ్ మాస్టర్లు తెలిపారు.విద్యార్థినుల విజయానికి గ్రామ సర్పంచ్ కాసుల అంజయ్య గౌడ్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# విద్యార్థులందరికీ క్రీడా దుస్తుల కోసం నగదు అందజేసిన రామచంద్రారెడ్డి




**రాజపేట, డిసెంబర్ 23, (ప్రజా జ్యోతి)**

రాజాపేట మండలం చల్లూరు గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లోని 6వ, తరగతి నుండి 10వ, తరగతి వరకు చదువుతున్న 128 మంది విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలకు ధరించే దుస్తులు(స్పోర్ట్స్ డ్రెస్ )లకు కావలసిన రూ. 29000 ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత కి మంగళవారం అందజేశారు. ఎన్. ఆర్. ఐ , కె.కె. ఆర్. ఫౌండేషన్ చైర్మన్ కంచర్ల రామచంద్రారెడ్డి అందచేసారు. రామచ్చేంద్రారెడ్డి మాట్లాడుతూ పాఠశాలకు కావలసిన వనరుల ఏర్పాటుకు సాయ శక్తుల కృషి చేస్తానని, విద్యార్థులను ఉన్నత స్థాయికి ఎదిగేవిధముగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, ఉపాధ్యాయులు, విద్యార్థులు చల్లూరు గ్రామ పాఠశాల కు జిల్లా, రాష్ట్ర,స్థాయి లో గుర్తింపు తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ ఉపసర్పంచ్. బింగి.శ్రీనివాస్, శ్రీపతి, శ్రీనివాసరెడ్డి, పాఠశాల ఉపాధ్యాని, ఉపాధ్యాయులు కటకం నాందేవ్, కిసరి రమేష్, సారంగపాణి, కృష్ణవేణి లు పాలుగోన్నారు.

# జిల్లా సైన్స్ ఎగ్జిబిషన్‌లో చల్లూరు హై స్కూల్ ఘన విజయం

**రాజాపేట:డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి)**




రాజాపేట మండలం చల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వలిగొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో రెండు ప్రథమ బహుమతులు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. ఆరోగ్యం, పరిశుభ్రత విభాగంలో తొమ్మిదో తరగతి విద్యార్థిని గొట్టిపాముల లక్ష్మి ప్రసన్న ప్రథమ బహుమతి సాధించగా, ఆమెకు జీవ శాస్త్ర ఉపాధ్యాయుడు టి. వీరభద్రం మార్గదర్శకత్వం వహించారు. నీటి సంరక్షణ, నిర్వహణ విభాగంలో తొమ్మిదో తరగతి విద్యార్థిని ఆర్. భాగ్యశ్రీ ప్రథమ బహుమతి సాధించగా, ఆమెకు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు పి. రాజు మార్గదర్శకత్వం వహించారు. లక్ష్మీ ప్రసన్న తరపున వై.హారిక బహుమతి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె. సత్యనారాయణ విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయగా, మండల విద్యాశాఖ అధికారి చందా రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. వసంత విజేతలైన విద్యార్థులను మార్గదర్శక ఉపాధ్యాయులను అభినందించారు.

# సాగర్ విద్యుత్ శాఖ ఏ,ఈ గా మాధవ చారి బాధ్యతలు

**నాగార్జునసాగర్ డిసెంబర్ 23 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ విద్యుత్ శాఖ ఏ,ఈ గా ఎం.మాధవ చారి మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఏఈ బదిలీపై వెళ్లడంతో,మాధవ చారిని నూతన ఏఈగా నియమించరు,గతంలో మిర్యాలగూడ ఎం.ఆర్.టి విభాగంలో సబ్ ఇంజనీర్‌గా సమర్ధవంతంగా విధులు నిర్వహించారు. ఆయన సేవలను గుర్తించిన శాఖ,అసిస్టెంట్ ఇంజనీర్‌గా పదోన్నతి కల్పిస్తూ సాగర్‌కు బదిలీ చేసింది.ఈ మేరకు ఆయన మంగళవారం తన కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు,బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ



విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి అంతరాయం కలగకుండా, మెరుగైన సేవలందించడమే తన ప్రాధాన్యమని తెలిపారు.కార్యాలయంలో సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు,?ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది,ఇతర నేతలు నూతన ఏఈ మాధవ చారికి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు ఘనంగా ప్రారంభం

నాగారం డిసెంబర్ 23 ప్రజా జ్యోతి.

ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ క్రీడోత్సవాల ప్రారంభోత్సవం ఫణిగిరి గ్రామంలో మంగళవారం ఉత్సాహభరితంగా జరిగింది. సిఎస్ఐ దేకేట్ సెంటర్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకను విజయవంతం చేశారు.ఈ క్రీడోత్సవాలను ఫణిగిరి సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణ, సమైక్యత, ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. గ్రామీణ స్థాయిలో కబడ్డీ వంటి సంప్రదాయ క్రీడలకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి వస్తారని తెలిపారు.జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన జట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రారంభోత్సవం అనంతరం తొలి మ్యాచ్‌లు ప్రారంభమయ్యాయి. ఉత్సాహంగా నినాదాలు చేస్తూ ప్రేక్షకులు ఆటగాళ్లకు మద్దతు పలికారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, యువకులు పాల్గొని క్రీడోత్సవానికి ప్రత్యేక శోభను చేకూర్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘ కాపరి జయరాజ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రామ్ రెడ్డి, ఉప సర్పంచ్ భాను ప్రకాష్ యాదవ్, నాగారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, మాజీ ఎంపీటీసీ జంపాల శోభా రాజు, శేఖర్ రెడ్డి, ముదిగొండ లాజరు, కుల పెద్దలు గోరంట్ల సామేల్, చిలుకూరి సామేల్, గోడిశాల అనిల్, సూర్యాపేట జిల్లా కబడ్డీ జాయింట్ సెక్రెటరీ చిలుకూరి మణికుమార్,ఈదుల కిరణ్ కుమార్, వార్డ్ మెంబర్స్ యాట సంతోష, భాష మల్ల బాబురావు, అధ్యక్షులు సురేష్, ప్రదీప్, ప్రకాష్, సందీప్, యువజన సంఘ సభ్యులు, గ్రామస్తులు క్రీడాకారులు పాల్గొన్నారు



# అప్పుడు జర్నలిస్టు.. ఇప్పుడు సర్పంచ్ సర్పంచ్ అనిల్ ను సన్మానిస్తున్న జర్నలిస్టులు



**ఆలేరు డిసెంబర్ 23 ప్రజా జ్యోతి**

గతంలో జర్నలిస్టుగా పని చేసి ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికలలో టంగుటూరు గ్రామ సర్పంచ్ గా గెలిచిన జూకంటి అనిల్ ను ఆలేరు మండల జర్నలిస్టు లు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పుష్పగుచ్చం అందించారు. ఈ కార్యక్రమంలో ఎర్ర జాన్సన్, మొరిగాడి మహేష్, ధీరునగిరి శ్రీనివాస్, సిరిగిరి స్వామి, ముళ్ళకల రవికుమార్, దాసి శంకర్, గుండు మధుసూదన్, దూడల సాగర్, సాయిరాం, సంపత్,విశ్వనాథం, మల్లేశం, పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన గ్రామ సర్పంచ్ మధు



**ఆలేరు డిసెంబర్ 23 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజిపేట గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన కంతి మధు మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ను కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిష్టయ్య, మాజీ ఉపసర్పంచ్, కిష్టయ్య, నాగరాజు పాల్గొన్నారు.

# వైద్య ఖర్చుల నిమిత్తం 10000 రూపాయల ఆర్థిక సహాయం

అనంతగిరి డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):గుంజ లక్ష్మి కుటుంబానికి అండగా డా,,అంజి యాదవ్అనంతగిరి :మండల కేంద్రంలో బీసీ కాలనీలోఇటీవల అగ్ని ప్రమాదానికి గురైన గుంజ లక్ష్మిని వారి నివాసంలో పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం 10000ల రూపాయలు ఆర్థిక సాయం అందించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు కంటెస్టెడ్ ఎమ్మెల్యే డా,, మల్లెబోయిన అంజి యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మి కుటుంబానికి అన్నివేళలా అండదండలుగా ఉంటామని ఆయన తెలిపారు. అగ్ని ప్రమాదంలో గాయపడిన లక్ష్మి కుటుంబం నిరుపేద కుటుంబంను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంజి యాదవ్ వెంట 1 వార్డు మెంబర్ కోమెరా మౌలిక శ్రీకాంత్, 5 వార్డ్ మెంబర్ కతిమాల వెంకన్న, కోమెర లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రేమ, త్యాగాలకు ప్రతీకగా క్రిస్మస్ ప్రేమ విందు

**నాంపల్లి, డిసెంబర్,23(ప్రజా జ్యోతి):**

ఏసుక్రీస్తు ప్రేమ, దయ ప్రజలందరి జీవితంలో మార్గదర్శకమని నాంపల్లి మండల తహసీల్దార్ గూగులోత్ దేవా సింగ్ తెలిపారు. మంగళవారం నాంపల్లిలో బెతస్తా ప్రార్థన మందిరంలో అధికారికంగా ఏర్పాటు చేసిన క్రిస్మస్ ప్రేమ విందు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసీల్దార్ పాల్గొని పాస్టర్లతో కలిసి క్రిస్మస్ కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రార్థన మందిరంలో ప్రార్థన గీతాలు ,ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపిన ప్రేమ, అనురాగాలు ప్రజల జీవనశైలికి క్రీస్తు మార్గం ద్వారా అనుసరణీయమన్నారు. కుల, వర్గ బేధాలు లేకుండా క్రైస్తవులు ప్రేమానురాగాలతో మెలగడం సంతోషకరం అన్నారు. ప్రేమ, త్యాగాలకు ప్రతీకగా ఏసుక్రీస్తు నిలిచారని అన్నారు. నాంపల్లి ప్రజలు సుఖ సంతోషాలతో కలిగి




అభివృద్ధి చెందాలన్నారు. ప్రజలందరికీ తహసీల్దార్ క్రిస్మస్ ప్రేమ విందు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎయిమ్స్ బీబీనగర్ ని సందర్శించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత





**బీబీనగర్:డిసెంబర్ 23(ప్రజాజ్యోతి)**

బీబీ నగర్ ఎయిమ్స్ ని ఈరోజు తెలంగాణ జాగృతి జనం బాట లో భాగంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత యాదాద్రి భువనగిరి జిల్లాకు వచ్చాం.ఇప్పటి వరకు 16 జిల్లాల్లో పర్యటించాం. మా చొరవతో చాలా సమస్యలు పరిష్కారమవుతుండటం సంతోషం. ఎయిమ్స్ ను మేము సందర్శించాం.ఈ సందర్భంగా మాట్లాడుతు ఇక్కడ ఎమర్జెన్సీ మందులు కూడా లేవు. 2014-2015 లో మేము పార్లమెంట్ లో పట్టుబట్టి తెలంగాణకు ఎయిమ్స్ వచ్చేలా చేసుకున్నాం. మొదటి బ్రౌన్ ఫీల్డ్ ప్రాజెక్ట్ ఇది. నిమ్స్ ను మనం ఎయిమ్స్ చేసుకున్నాం.2016 లో ప్రారంభమైనప్పటికీ ఇప్పటికీ కూడా ఇక్కడ ఎమర్జెన్సీ మందులు లేవు. యాక్సిడెంట్ అయి ఇక్కడకు వస్తే ప్రాణాలు పోయే పరిస్థితి ఉంది. కేంద్రం నుంచి రూ. 750 కోట్లు వచ్చినప్పటికీ కాంట్రాక్టర్ ఆలస్యం చేస్తున్నాడని చెబుతున్నారు. ఇంతమంచి ఇన్ స్టిట్యూట్ వచ్చినప్పుడు దాన్ని పూర్తి చేయించుకునే బాధ్యత మనదే.ఇక్కడి ఎమ్మెల్యేలు, మంత్రులు కాంట్రాక్టర్ తో మాట్లాడి ఎయిమ్స్ ను పూర్తి చేయాలి.కార్యక్రమంలో చందుపట్ల సుజిత్ రావు,భాషబోయిన బాలప్రసాద్, అర్షద్ తదితరులు పాల్గొన్నారు

# రామన్నపేట కోర్టులో బాల్య వివాహాల చట్టాలపై ప్రత్యేక సదస్సు

**సీనియర్ సివిల్ జడ్జి జి.సబిత అధ్వర్యంలో ఏర్పాటు**

**హాజరైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మరియు సెంకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ జడ్జీ, న్యాయవాదులు**



రామన్నపేట, డిసెంబర్. 23 ప్రజా జ్యోతిరామన్నపేట సీనియర్ సివిల్ కోర్టు అవరణంలో బాల్య వివాహాలపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. రామన్నపేట సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ జడ్జి డి.సత్తయ్య, జిల్లా న్యాయ సహాయ న్యాయవాది ఎస్. సాయి శ్రీనివాస్ లు హాజరయ్యారు. ఈ సదస్సు నందు వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాలతో, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ఇంకా కూడా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు జరిగిన సర్వే లో తేలినట్లు, ఇలా బాల్య వివాహాలు జరగకుండా ఉండాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన "బాల్ వివాహ్ ముక్తి భారత్ "అనే కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ఆర్థిక, సామాజిక పరిస్థితుల దృష్ట్యా ఎక్కువ మొత్తం లో వివాహాలు జరుగుతున్నట్లు, ఇలా బాల్య వివాహాలు జరగడం వల్ల చిన్న వయస్సు వారికి వచ్చే అనారోగ్య సమస్యలు, కుటుంబ సమస్యలు ఎన్నో ఎదుర్కోవాల్సి ఉంటదని, బాల్య వివాహాలు చేసిన వారికి, చేసుకున్న వారికి, సహకరించిన వారికి ఎలాంటి శిక్షలు పడుతాయో తెలిపారు. వాటిని ఆరికట్టడం కోసమే ఈ ప్రత్యేకమైన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ సదస్సు లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ తమకు తాము ప్రతిజ్ఞ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతిజ్ఞ అనంతరం ప్రతి ఒక్కరూ పోస్టర్ నందు ఫొటో గ్యాలరీ లో ఫొటో దిగి, సిగ్నేచర్ కాంపెయిన్ లో పోస్ట్ పై సంతకాలు సేకరణ చేయించారు. ఈ సదస్సు హాజరైన ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో నా కుటుంబంలో, చుట్టూ పరిసర ప్రాంతాలు లేదా సమాజంలో బాల్య వివాహాలు జరగకుండా చూసుకుంటానని, బాల్య వివాహం ప్రయత్నం జరిగితే పంచాయితీ లేదా ప్రభుత్వం అధికారులకి సమాచారం నివేదిస్తామని, బాల్య వివాహ రహిత భారత్ సృష్టికి నేను మద్దతు ఇస్తానని ప్రతిజ్ఞ చేశారు. బాల్య వివాహాలు ఆరికట్టడం లో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంఏ మస్జిద్, సీనియర్ న్యాయవాదులు, సర్వీసెస్ టీమ్ సిబ్బంది, సభ్యులు, అంగన్ వాడి కేంద్రాల సూపర్వైజర్, టీచర్లు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, కోర్టుకు హాజరైన ప్రజలు, లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, కోక సబిత, కానుగాంటి శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.



# అసెంబ్లీ సమావేశాలలోనే విద్యాహక్కు చట్టం అమలు చేయాలి- బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలోనే విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన పేర్కొన్నారు. భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీలోని ఇందిరానగర్ కాలనీలో అంబేడ్కర్ యువజన సంఘం, బహుజన ప్రజాశక్తి ఆధ్వర్యంలో ఈ నెల 27న హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద నిర్వహించనున్న విద్యాహక్కు చట్టం సమావేశానికి సంబంధించిన కరపత్రాలను సోమవారం ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నల్ల లక్ష్మణ్ మాట్లాడుతూ, విద్యాహక్కు చట్టం అమలు ఆలస్యం కావడం వల్ల పేద, బహుజన వర్గాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి చట్టాన్ని పూర్తిస్థాయిలో



అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, అరుణోదయ యువజన సంఘం అధ్యక్షుడు పెద్దల సుధాకర్, కరగాళ్ల కుమార్, ఎర్ర శంకరయ్య, పోతగాళ్ల దానయ్య, కుక్క కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మేరీ మదర్ పాఠశాలలో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు

నాగారం డిసెంబర్ 23 ప్రజా జ్యోతి.మండల పరిధిలో ఫణిగిరి



గ్రామంలోని మేరీ మదర్ పాఠశాలలో మంగళవారం నాడు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏసుక్రీస్తు జీవిత చరిత్రకు సంబందించి చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా ఫాదర్ జోసెఫ్ మాట్లాడుతూ దేవుడైన యేసు కృప అందరిపై ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని దేవున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ జోసెఫ్, మేనేజర్ సిస్టర్ రీనా జేవియర్, హెచ్ ఎమ్ సిస్టర్ రోజ్ మేరీ, సిస్టర్లు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు చిన్నారులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వడ్డే వెంకన్నను సన్మానించిన రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

నాగారం డిసెంబర్ 23

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం నాగారం మండలం మాచిరెడ్డిపల్లి గ్రామంలో స్థానిక సమరంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి శ్రీ వడ్డే వెంకన్న, వార్డ్ మెంబర్స్ ను తుంగతుర్తి లోని రెడ్ హౌస్ లో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో పూలమాలతో సత్కరించారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాకారంతో రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రతి కార్యకర్తకు చేరే విధంగా కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు పసుపులేటి వెంకటరెడ్డి, పిన్నపరెడ్డి రవీందర్ రెడ్డి, శీల లింగమలు, శీల కృష్ణమూర్తి, గ్రామ శాఖ వడ్డే యాదగిరి, మండల జనరల్ సెక్రెటరీ యూత్ నాతి శ్రీనివాస్, నాతి కృష్ణ, మహేష్ ఉప్పలయ్య ,అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# మృతుడు వెంకటేశ్వర్లు కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన సంజయ్ దాస్

**చిట్యాల డిసెంబర్ 23(ప్రజా జ్యోతి ప్రతినిధి)**

: చిట్యాల పట్టణనీ 10వ వార్డుకు చెందిన కార్పెంటర్ గుంటోజు వెంకటేశ్వర్లు చారి మంగళవారం ఉదయం 6 గంటలకు గుండెపోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ మలి దిశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ మృతుని పార్ధీవదేహానికి పూలమాలలు వేసి వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 నగదు రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మూడ వెంకటాద్రి, జిట్ట మల్లేష్, గుంటోజూ శ్రీనివాసచారి, బాస్పాజు అంజి చారి, వెల్దుర్తి పెదరాజు, బాసోజు రామాచారి, వెల్దుర్తి రవిశంకర్, శివనేని గూడెం ఈశ్వర్, బక్కతట్ల నవీన్ పాల్గొన్నారు.

# అర్హత లేని వైద్యంపై.. ఐ ఎం ఎ పోరు బాట

## పల్లె డాక్టర్ల పేరిట ప్రజల ప్రాణాలతో ఆటలాడితే ఉపేక్షించేది లేదు

## ఐ ఎం ఎ అధ్యక్ష, కార్యదర్శులు అశ్విన్ కుమార్, జానకిరాములు

మిర్యాలగూడ, డిసెంబర్ 23,( ప్రజాజ్యోతి ): పల్లె డాక్టర్ల పేరిట, అర్హత లేని వైద్యం చేస్తూ పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే ఉపేక్షించేది లేదని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మిర్యాలగూడ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కె. అశ్విన్ కుమార్, డాక్టర్ ఈ. జానకి రాములు లు హెచ్చరించారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అర్హతలేని వైద్యులు అక్రమంగా క్లినిక్ లు ఏర్పాటు చేసి ల్యాబ్లు ఏర్పాటు చేసి టెస్టులు చేస్తూ, మందుల ప్రెస్క్రిప్షన్స్ రాస్తున్నారని నేషనల్ మెడికల్ కౌన్సిల్ చట్టాల ప్రకారం ఇవన్నీ నేరపూరిత చర్యలని అన్నారు. పల్లె డాక్టర్లని, ఆర్ఎంపీలు, పీఎంపీలని చెప్పుకుంటూ గ్రామీణ సుశ్రుత వైద్య సంఘం పేరుతో అర్హత లేని వైద్యం చేస్తూ సంఘటిత నేరాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ అక్రమ తంతు పల్లెటూర్ల నుండి పట్టణాలకు వరకు వ్యాపించి పేద ప్రజలను వైద్యం పేరుతో దో చేస్తున్నారని విమర్శించారు. శృతి మించి పోతున్న అర్హతలేని వైద్యులపై తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సంయుక్తంగా దాడులు చేసి వారి అక్రమాలకు అడ్డుకట్ట వేస్తామని హెచ్చరించారు. ఐఎంఏ మాజీ అధ్యక్షుడు డాక్టర్ టి.సతీష్ కుమార్ మాట్లాడుతూ అర్హత గల వైద్యులందరూ ఎన్ఎంసి మార్గదర్శకాలను, నియమాలను కచ్చితంగా పాటించాలని కోరారు. వైద్య విద్యలో ఏ రంగంలో నిష్ణాతులుగా సర్టిఫికెట్ పొందారు దాని వరకే ప్రదర్శించాలని కోరారు. కన్సల్టేషన్ రూమ్ లో రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ను, అందించే సేవల వివరాలు, ధరల పట్టికను కచ్చితంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్ఎంసి నిబంధనలకు కట్టుబడి పనిచేసే అర్హత గల వైద్యులకు ఐఎంఏ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. అర్హత లేని వైద్యంపై చేసే పోరుబాటలో అందరూ కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్ మనోహర్, కోశాధికారి డాక్టర్ ఎం శ్రీ ప్రియ, జాయింట్ సెక్రటరీ లు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




# హరిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైంటిస్ట్ ప్రోగ్రాం

హుజూర్ నగర్, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి): హరిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందని ఎంఈఓ సైదా నాయక్ అన్నారు. మంగళవారం ఈ కార్యక్రమంకు హుజూర్ నగర్ మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఎంపిక కాబడిన విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల కోసం రోబోటిక్స్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ సైదా నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగానికి పేద పిల్లల




బంగారు భవిష్యత్తు కోసం, సమాజ శ్రేయస్సుకోసం హరిత ఫౌండేషన్ చేస్తున్న సేవలను కొనియాడుతూ, ఈ సేవలు అందిస్తున్న హరిత ఫౌండేషన్ చైర్మన్ ఫణి రాజ్ కుమార్ ని, సభ్యులు కేశవరెడ్డి ని అభినందించారు. అనంతరం హరిత ఫౌండేషన్ వారు విద్యార్థులకు టీ షర్ట్స్, షూస్ అందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాతారాజు శ్రీనివాసు, రామకృష్ణ, పూర్ణచందర్ రావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# గొల్ల?కురుమ సర్పంచులకు ఘన సన్మానఓ చేసిన బి ఆర్ ఎస్ మాజి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

**బీబీనగర్ డిసెంబర్ 23(ప్రజాజ్యోతి)**

బీబీ నగర్ మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా గెలుపొందిన గొల్ల, కురుమ సర్పంచులు మరియు వార్డు సభ్యులను బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముందుగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దూదిమెట్ల బాలరాజు యాదవ్ మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను శాలువాతో సన్మానించి గౌరవం తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు గ్రామాభివృద్ధి లక్ష్యంగా సమిష్టిగా పనిచేయాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గొర్ల కాపర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండెబోయిన అయోధ్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సోము రమేష్ కురుమ, భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చీర ఐలయ్య, నాయకులు గూదే శ్రీశైలం, సర్పంచులు కొమిరె శ్రీకాంత్, ఏర్పుల



నాగరాజు, డబ్బికార్ రాజేశ్వర్, హుస్సేన్, పెరబోయిన లక్ష్మీనారాయణ, దవాడి సత్యనారాయణ, చింతల రఘుపతి, పొట్టినగారి జగన్, అందె యాదగిరి. ఉప సర్పంచ్. దాబాటి బాల పోచయ్య. దొడ్డి రమేష్ కురుమ. ఉగ్గి నరసింహ కురుమ. గుదే వెంకటేశం. సారాజి కొండల్. ఎర్ర సాని పాల్గొన్నారు.

# చెక్క రమేష్ కుటుంబానికి ఫోటోగ్రాఫర్లు 90వేల సాయం

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి)మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల పాముకాటుతో మృతి చెందిన ఫోటోగ్రాఫర్ యూనియన్ సభ్యుడు చెక్క రమేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మండలంలోని ఫోటోగ్రాఫర్లు కలిసి సుమారు రూ.90,000 చందాలు సేకరించి రమేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతి చెందిన రమేష్ కుటుంబానికి అసోసియేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నాయకులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు దోర్నాల గణేష్, మాజీ అధ్యక్షుడు గుద్దేటి పాండు, కోశాధికారి రవ్వ నవీన్, సహాయ కార్యదర్శి మాచర్ల కృష్ణానంద, కార్యవర్గ సభ్యులు సకినాల సిద్దేశ్వర్, ఎర్రవల స్వామి, సభ్యులు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి నీతూని వరించిన ధనుర్ ముఖి అవార్డుసినీనటుడు పృధ్వీరాజ్ చేతుల మీదుగా అవార్డు





**మిర్యాలగూడ, డిసెంబర్ 23,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణానికి చెందిన విద్యార్థిని చిన్నారి భూక్య నీతు కు ధనుర్ముఖి అవార్డు లభించింది. పట్టణానికి చెందిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు పి ఎ బూక్య రాంబాబు, అరుణ దంపతుల కుమార్తె అయిన నీతు చిన్నతనం నుండే నృత్యం లో శిక్షణ తీసుకుంటుంది. ఆదివారం హైదరాబాద్ ఆదర్శనగర్ లోని బిర్లా సైన్స్ అకాడమిలో భాస్కర ఆడిటోరియంలో జరిగిన ధనుర్మాస సంగీత నృత్య మహోత్సవంలో విజయ మాధవి సేవా సాంస్కృతిక అకాడమి ఆధ్వర్యంలో చిన్నారులకు నిర్వహించిన నృత్యం పోటీలలో నీతు నృత్య ప్రదర్శన ప్రతిభావంతంగా ఆకట్టుకుంది. దీంతో ధనుర్ ముఖి అవార్డుకు ఆమెను ఎంపిక చేశారు. తెలుగు సినీ పరిశ్రమలో విలక్షణ నటుడిగా గుర్తింపు తెచ్చుకున్న డాక్టర్ బాలిరెడ్డి పృథ్వీరాజ్ చేతుల మీదుగా చిన్నారి నీతూకి అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా గురువు వేణుగోపాల శర్మ, తెలంగాణ విజయ మాధవి సేవా సాంస్కృతిక అకాడమి వ్యవస్థాపకులు విజయ మాధవి లు చిన్నారిని అభినందించారు. ముందు ముందు మరింత ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నీతు తల్లిదండ్రులు రాంబాబు అరుణలు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిమిక్రీ ఆర్టిస్ట్ రమేష్, సినీ కొరియోగ్రాఫర్ నిక్సన్, తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ రిక్రూట్మెంట్ బోర్డ్ జాయింట్ డైరెక్టర్ శశి శ్రీ, హెల్త్ ఫిట్నెస్ మోటివేటర్ అనుప్రసాద్ తదితరులు ఉన్నారు.

# నిన్న ప్రమాణస్వీకారం? నేడు అభివృద్ధి పనులకు శ్రీకారం

సర్పంచ్ గౌరీ శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ సుర్కంటి అనుప్ రెడ్డి తో రోడ్ల మరమ్మతులు ప్రారంభం

చౌటుప్పల్, డిసెంబర్ 23 ( ప్రజా జ్యోతి ): దేవలమ్మ నాగారం గ్రామంలో సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్, ప్రమాణస్వీకారం పూర్తయిన వెంటనే గ్రామ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మంగళవారం 5వ వార్డులో ఉప సర్పంచ్ సుర్కంటి అనుప్ రెడ్డి తో కలిసి ఇండ్ల మధ్య ఉన్న చెత్తను తొలగించి, రోడ్ల మరమ్మతు పనులు ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడి తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, ఇతర మౌలిక సౌకర్యాల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..



“గ్రామ అభివృద్ధే మా ప్రధాన లక్ష్యం. ప్రతి సమస్యకు సమర్థవంతమైన పరిష్కారం చూపిస్తాము” అని హామీ ఇచ్చారు. గ్రామస్తులు సర్పంచ్ చొరవకు సానుకూలంగా స్పందించి, నూతన పాలకవర్గంపై నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

# ఆలేరు నియోజకవర్గంలో గెలిచిన సర్పంచ్ లకు, ఉపసర్పంచ్ లకు సన్మాన సభ.

**ముఖ్య అతిథిగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్..**

యాదగిరిగుట్ట,డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):-యాదగిరిగుట్ట పట్టణంలో ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటు చేశారు.ఆలేరు నియోజకవర్గంలో గెలిచిన సర్పంచ్ లకు, ఉపసర్పంచ్ లకు సన్మాన సభ ఏర్పాటు చేసి మెమోటో,లక్ష్మి నరసింహ స్వామి వారి కండువా లడ్డు ప్రసాదం అందజేశారు.సర్పంచులు, ఉపసర్పంచులకు ఆత్మీయ సన్మాన సభను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ సభకు తెలంగాణ రాష్ట్ర, ఎస్సి ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,ముఖ్యఅతిథిలుగా హాజరైయ్యారు..ముందుగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఆ తర్వాత మంత్రి అడ్లూటి,ఎంపీ చామల చేతుల మీదుగా సర్పంచులకు ఘన సన్మానం చేశారు.యాదగిరిగుట్ట పట్టణంలోని గోశాల వద్ద నుండి సుమారు 2000 మందితో భారీ ర్యాలీ నిర్వహించి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సన్మాన సభలో పాల్గొన్నారు. ఆలేరు నియోజకవర్గంలోని సర్పంచులు ఉపసర్పంచులు వార్డు సభ్యులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున ఈ సమావేశంలో



పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల విశ్వాసంతో



ఎన్నికైన సర్పంచ్లందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొంటూ, గ్రామ స్థాయి పాలన బలపడితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి అందేలా సర్పంచ్లు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా విద్య, వైద్యం, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కేటాయిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుంటూ, పారదర్శక పాలనతో ప్రజల విశ్వాసాన్ని మరింత బలపర్చాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం పట్ల ఎప్పుడూ నిబద్ధతతో పనిచేస్తుందని, ప్రజల అవసరాలను తెలుసుకొని వాటికి పరిష్కారాలు చూపడమే పార్టీ విధానమని తెలిపారు.

# జాతీయ స్టాండింగ్ కౌన్సిల్ గా బాల్యం వెంకటాచలపతి



చౌటుప్పల్ డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి) : చౌటుప్పల్ పట్టణానికి చెందిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల్యం వెంకటా చలపతి ని జాతీయ స్టాండింగ్ కౌన్సిల్ గా నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వ శాఖలకు సంబంధించి అన్ని శాఖలకు కేంద్ర ప్రభుత్వ న్యాయవాదిగా మూడు సంవత్సరాలు కొనసాగుతారని సర్కులర్ లో పేర్కొన్నారు.

# ప్రతిభ కనబరిచిన తుమ్మడం పంచాయతీ కార్యదర్శి -పంచాయతీ కార్యదర్శి ప్రశంసా పత్రం

నిడమనూరు, డిసెంబర్ 23(ప్రజాజ్యోతి ):తుమ్మడంగ్రామ



పంచాయతీ ఎన్నికల విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గ్రామపంచాయతీ కార్యదర్శి జి లింగయ్య కు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రశంస పత్రాన్ని అందజేశారు. పంచాయతీ కార్యదర్శిగా ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించినందుకు గాను మంగళవారం కలెక్టరేట్ లోని ఉదయ్ ఆదిత్య భవన్ లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాన్ని అందజేసి పులువురు అభినందించారు.



# నకిలీ డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

## బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్




**మిర్యాలగూడ, డిసెంబర్ 23,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడలో విచ్చలవిడిగా అర్హత లేని నకిలీ డాక్టర్లు వైద్యులుగా చలామణి అవుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్. మంగళవారం స్థానిక బీసీ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలోమాట్లాడుతూ మిర్యాలగూడ కి నిత్యం చుట్టుపక్క గ్రామాల నుండి అనారోగ్య సమస్యలతో పెద్ద సంఖ్యలో రోగులు డాక్టర్లను సంప్రదిస్తూ ఉంటారని,ఇది అదునుగా చేసుకొని కొంతమంది నకిలీ డాక్టర్లు ఆర్,ఎంపీ,ల ను అడ్డాగా చేసుకొని పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. ఇలాంటి నకిలీ డాక్టర్లపై వైద్యశాఖ కఠిన చర్యలు తీసుకోవడమే కాక ఐ,ఎం,ఏ కూడా నకిలీ డాక్టర్ల పై నిఘ ఉంచాలని ఆయన కోరారు. కొంతమంది నకిలీ డాక్టర్ల వల్ల నిజమైన వైద్యులకి కూడా చెడ్డ పేరు వస్తుందన్నారు.ప్రజల అనారోగ్యాన్ని అదునుగా చేసుకొని టెస్టుల పేరిట పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేయడమే కాక కొంతమంది హాస్పిటల్స్ నిర్మించుకొని విసిటింగ్ డాక్టర్లతో వైద్యం చేయిస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న కొంతమంది నకిలీ డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటేనే ఈ నకిలీ డాక్టర్ల కు అడ్డుకట్ట వేసిన వాళ్ళు అవుతారన్నారు. వైద్యశాఖ ఈ నకిలీ వారిపై కఠిన చర్యలు తీసుకోలేకపోతే మాత్రం మిర్యాలగూడలో పెద్ద ఎత్తున ఆందోళన లు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దాసరాజు జయరాజ్,చేగొండి మురళి యాదవ్ లు పాల్గొన్నారు.

# లక్ష్మీ తండా సమగ్రాభివృద్ధికి కృషి



సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23(ప్రజాజ్యోతి) :గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో ముందుంటానని లక్ష్మీ తండా నూతన సర్పంచ్ లునావత్ విష్ణు నాయక్ అన్నారు. సోమవారం సూర్యాపేట మండలం లక్ష్మీ తండ గ్రామ పంచాయతీలో ఆర్వో గోపికృష్ణ, పంచాయతీ సెక్రెటరీ ఆశా సుల్తానా ఆధ్వర్యంలో నూతన సర్పంచిగా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలతో కలిసి పనిచేస్తానని తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో ముందుంటానని తెలిపారు. గ్రామ ప్రజలందరినీ కలుపుకుని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేలా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ జగపతి, ఆనంద్, పాండు నాయక్ ,నికిత, ఫుల్ సింగ్, జాటోత్ వినోద్, అనిత, హేమ్ సింగ్, రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మండలాధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్..



నూతనకల్.. డిసెంబర్ 23 ప్రజా జ్యోతి :మండల పరిధిలోని ఎర్ర పహడ్ గ్రామానికి చెందిన నూతన సర్పంచ్ గాడుదుల లింగరాజు యాదవ్ మండలాధికారులను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు అధికారులతో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కావలసిన సహాయ సహకారాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు,ఎస్సై నాగరాజు,గ్రామ నాయకులు గౌడి చర్ల లింగయ్య,కొమ్ము సోమయ్య, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఇరుగు ఆంజనేయులు,కొమ్మన బోయిన అనిల్,అశోక్,అనంతుల లింగయ్య,అనంతుల మధు,సూరారపు లక్ష్మయ్య, కొంగల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ సామాజిక కార్యకర్త గోపీకి కిసాన్ సేవా రత్న అవార్డు

నడిగూడెం, డిసెంబర్ 23 ,ప్రజా జ్యోతి:నడిగూడెం మండల కేంద్రానికి చెందిన సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, వ్యవసాయ సామాజిక కార్యకర్త డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి )కి మంగళవారం నల్గొండ జిల్లా నకిరేకల్ లో హైదరాబాద్ కు చెందిన గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ రైతు దినోత్సవం కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి చేతుల మీదుగా కిసాన్ సేవా రత్న అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి, ప్రతినిధులు ప్రభాకర్ రెడ్డి, పావని, గోనా రెడ్డి, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. తాను స్వచ్చందంగా నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయం పై రైతు చైతన్య యాత్రకు, ఇంకా పలు రైతు సేవా కార్యక్రమాలకు ఈ గుర్తింపు వచ్చిందని గోపయ్య ఆనందం వ్యక్తం చేశారు.



# భారత్- బంగ్లాల మధ్య ఉద్రిక్తతల వేళ రష్యా కీలక వ్యాఖ్యలు

బంగ్లాదేశ్ స్వాతంత్ర్యోద్యమంలో భారత్ పాత్రను గుర్తు చేసుకోవాలని హితవు

సాధ్యమైనంత త్వరగా భారతదేశంతో సంబంధాలు మెరుగుపర్చుకోవాలని సూచన

ఇరు దేశాల మధ్య స్థిరత్వం కోసం వైరాన్ని వీడాలన్న రష్యా రాయబారి

హైదరాబాద్,

భారత్ – బంగ్లాదేశ్ ల మధ్య ఇటీవల ఉద్రిక్తతలు పెరిగిన విషయం విదితమే. అంతర్గత అశాంతితో పాటు ఇటీవలి రాజకీయ పరిణామాల నేపథ్యంలో భారత్ కు బంగ్లాదేశ్ దూరమవుతోంది. భారత్ పట్ల శత్రుభావంతో వ్యవహరిస్తోంది. ఇరుదేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ లోని రష్యా రాయబారి అలెగ్జాండర్ గ్రిగోరివిచ్ ఖోజిన్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశంతో శత్రుత్వం మంచిది కాదంటూ బంగ్లాదేశ్ కు హితవు పలికారు. వైరాన్ని వీడి ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని సూచించారు. బంగ్లాదేశ్ స్వాతంత్ర్య పోరాటంలో భారత్ పాత్రను గుర్తు చేసుకోవాలని చెప్పారు. ఢాకాలో జరిగిన ఓ కార్యక్రమంలో ఖోజిన్ మాట్లాడుతూ.. "భారత్ తో ఉద్రిక్తతలను ఎంత త్వరగా తగ్గించుకుంటే అంత మంచిది. 1971 లో బంగ్లాదేశ్ కు స్వాతంత్ర్యం వచ్చిందంటే కారణం భారతదేశం చేసిన సాయమేననే విషయం మర్చిపోవద్దు. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించడానికి అవసరమైన సాయం చేసేందుకు రష్యా సిద్ధంగా ఉంది. భారత్, బంగ్లాదేశ్, రష్యా.. మూడు దేశాలు కలిసి పనిచేస్తూ అభివృద్ధి సాధించాలి. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గించుకోవడం ఆసియా ప్రాంతంలో స్థిరత్వానికి దోహదపడుతుంది" అని వ్యాఖ్యానించారు. అదేసమయంలో భారత్, బంగ్లాదేశ్ ల ద్వైపాక్షిక సంబంధాల్లో రష్యా తలదూర్చాలని అనుకోవడం లేదని ఆయన స్పష్టం చేశారు. అయితే, ఇరు దేశాల మధ్య ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్తతలు మరింత పెరగకూడదని రష్యా భావిస్తోందని, అవసరమైన పక్షంలో ఉద్రిక్తత లను తగ్గించేందుకు ముందుకు రావడానికి సిద్ధమని ఖోజిన్ స్పష్టం చేశారు.

# ఢిల్లీలో బంగ్లాదేశ్ హైకమిషన్ ఎదుట ఉద్రిక్తత

దీపు చంద్ర దాస్ హత్యపై ఢిల్లీలో భారీ నిరసనలు

ఢిల్లీలోని బంగ్లా హైకమిషన్ ఎదుట కట్టుదిట్టమైన భద్రత

బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులపై ఆగ్రహం

భారత్‌లో దౌత్య కార్యాలయాల భద్రతపై బంగ్లాదేశ్ ఆందోళన

హైదరాబాద్,

బంగ్లాదేశ్‌లో హిందూ యువకుడు దీపు చంద్ర దాస్ హత్యకు నిరసనగా న్యూఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్ ఎదుట నిరసనలు కొనసాగుతున్నాయి. గత వారం మైమెన్సింగ్ జిల్లాలో ఇస్లామిస్ట్ గుంపు దాడిలో దీపు దారుణంగా హత్యకు గురికావడం దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేపింది. ఈ ఘటనను ఖండిస్తూ విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ), బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు, దేవాలయాల ధ్వంసం తక్షణమే ఆపాలని వారు డిమాండ్ చేశారు. నిరసనల నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు హైకమిషన్ పరిసరాల్లో భద్రతను కట్టుదిట్టం చేశా రు. మూడు వరుసల బారికేడ్లు ఏర్పాటు చేసి, పోలీసు, పారా మిలిటరీ దళా లను మోహరించారు. అయినప్పటికీ కొంతమంది నిరసనకారులు బారికేడ్లను తోసుకుంటూ ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించారు.

# రంగారెడ్డినగర్ సర్పంచ్ గా మామిళ్ళ హైమవతి ప్రమాణ స్వీకారం

గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటా

పాలకురాలిగా కాదు సేవకురాలుగా పనిచేస్తా

గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా

గ్రామ అభివృద్ధి మలక్ష్యం





నల్గొండ రూరల్ , డిసెంబర్ 23 ( ప్రజా జ్యోతి)రంగా రెడ్డి నగర్ గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ గా మామిళ్ళ హైమావతి ,ఉప సర్పంచ్ గా గంగన బోయిన రవీందర్ యాదవ్, వార్డు సభ్యులు వీరమల్ల వెంకన్న, పక్కిర్లు సునంద, మామిళ్ళ పూలమ్మ, నర యాదయ్య, సింగపంగా గోపాల్, మేడ బోయిన శంకర్,మేడ బోయిన రాధిక ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మాట్లాడుతూ.. అత్యధిక మెజార్టీతోను గెలిపించినందుకు మీకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అలాగే గ్రామ ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని గ్రామంలో మౌలిక వసతుల మెరుగుదల, త్రాగునీటి సరఫరా, డ్రైనేజ్ వ్యవస్థ, రహదారులు, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్య సేవలు అభివృద్ధి నడిపిస్తామని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరికి సహకారం అందిస్తాం మని పేర్కొన్నారు. నూతన సర్పంచ్, పాలకవర్గ సభ్యులందరూ కలసికట్టుగా పని చేసి,రంగారెడ్డి నగర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చుదిద్దుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భర్త మామిళ్ళ నగేష్ మామిళ్ళ పెద్దలు, కృష్ణారెడ్డి నరసింహ, యాదయ్య, నవీన్, విజయ్ కుమార్ గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బైబిల్ మిషన్ చర్చిలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



భక్తిశ్రద్ధలతో పాల్గొన్న క్రైస్తవ సోదరులు

కనువిందుగా సాంస్కృతిక కార్యక్రమాలు

?శాంతి,ప్రేమలే క్రీస్తు మార్గం పాస్టర్ సునీల్ అయ్యగారు

నాగార్జునసాగర్, డిసెంబర్ 23 ప్రజా జ్యోతి



విశ్వమానవ రక్షకుడు ప్రభువైన యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ బైబిల్ మిషన్ చర్చిలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు పాస్టర్ సునీల్ అయ్యగారు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు,ఈ సందర్భంగా చర్చి ప్రాంగణమంతా విద్యుత్ దీపాలతోరంగురంగుల నక్షత్రాలతో సుందరంగా అలంకరించారు.ఉదయం నుండే క్రైస్తవ భక్తులు పెద్ద సంఖ్యలో చర్చికి చేరుకుని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.చర్చి పాస్టర్ సునీల్ అయ్యగారు దైవ సందేశాన్ని అందిస్తూ క్రీస్తు చూపిన శాంతి,ప్రేమ,కరుణ మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని పిలుపునిచ్చారు.లోక రక్షణ కోసం జన్మించిన యేసుప్రభువు దీవెనలు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు,క్రిస్మస్ వేడుకల్లో భాగంగా చిన్నారులు,యువతీ యువకులు ఆలపించిన కీర్తనలు భక్తి పారవశ్యాన్ని నింపాయి,క్రీస్తు జననంపై ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను అలరించాయి.అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు,క్రిస్మస్ వేడుకలతో నాగార్జునసాగర్ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా చర్చి పాస్టర్ మాట్లాడుతూ లోక రక్షకుడైన యేసుక్రీస్తు శాంతి,ప్రేమ,కరుణలను చాటిచెప్పడానికి ఈ లోకంలో జన్మించారని తెలిపారు.సెమీ క్రిస్మస్ వేడుకలు కేవలం ఒక వేడుక మాత్రమే కాదని,ప్రతి ఒక్కరూ క్రీస్తు చూపిన మార్గంలో నడుస్తూ తోటివారి పట్ల ప్రేమను కలిగి ఉండాలని ప్రబోధించారు. సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొనాలని,యేసుక్రీస్తు భూమిపైకి వచ్చింది కేవలం ఒక మతం కోసం కాదు, మానవాళిని పాప విముక్తులను చేసి, వారిలో ప్రేమను నింపడానికి,ప్రతి ఒక్కరూ ఒకరినొకరు ప్రేమించుకుంటూ,కష్టాల్లో ఉన్నవారిని ఆదుకున్నప్పుడే నిజమైన క్రిస్మస్ అర్థం పరమార్థం నెరవేరుతుందిక్రీస్తు చూపిన కరుణ మార్గంలో అందరూ నడవాలని ఆయన కోరారు.కార్యక్రమంలో హెప్సిబా అమ్మ గారు,సరమ్మ,బ ఁగారి, మహిమ రాజు,రాజు,దయానంద్,ఏసు, దేవుడు,చిట్టి బాబు,చిట్టిబాబు,రాజు,జి ఇమ్మానుయేలు, రాజ్,కుమార్,శాంసన్,మేరీ,రమణ,రిబ్కాగ్రెస్,రూతమ,తదితరులు పాల్గొన్నారు.

